శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త





## వేడుకగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి రథోత్సవం



**బుచ్చి జూన్ 5 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షి తాయి (ఆదిదంపతుల) రథోత్స వం కన్నుల పండుగగా సాగింది. అర్చకులు వేదమంత్రోచరణ నడుమ మొదట గణపతి పూజా,పుణ్యాహా వచనం, రధంహోమం,వాస్తు బలి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణా టెంకాయకొట్టారు. అనంతరం రథోత్స వం కన్నుల పండుగగా సాగింది.భక్తులు పెద్దఎత్తున రథాన్ని లాగారు. గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య గ్రామ పురవీధులలో ట్యాంకులతో నీళ్ళు చల్లించి భక్తులకు కాళ్ళు కాల కుండా చేశారు.భక్తులు కర్పూరం వెలిగిం చి,హారతులు ఇచ్చారు.కొంతమంది భక్తులు రథం కింద గుమ్మడికాయాలు, మిరియాలు,ఉంచి మొ క్కులు తీర్చుకున్నారు. అంగరంగ వైభవంగా సాగిన రథోత్స వానికి ఉభయకర్తలుగా కీర్తి శేషులు దొడ్ల వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్ధం దొడ్ల వెంకట రమ ణారెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమార్తె బేతిరెడ్డి సుప్రజమ్మ, బేతిరెడ్డి త్రినాద్‌రెడ్డి,బెంగుళూరు వారు , కాళ యకాగోల్లుకు చెందిన జక్కా కోదండరామిరెడ్డి,జక్కా వెంకట్రామిరెడ్డి వ్యవహారించారు.ఈకార్యక్రమాలను ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణ పర్యవేక్షించారు. సిఐ హైమారావు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.రూరల్ డిఎస్‌పి ఆదిదంపతుల్ని దర్శించకున్నారు.ట్రాన్స్‌కో ఏడి శ్రీనివాసులు యుద్ధప్రాతిపదికన విద్యుత్ లైన్లు పునరుద్దించారు.

## గోడౌన్‌కు ఈవీఎంల తరలింపు



**నెల్లూరు అర్బన్,జూన్5,ప్రభాతవార్త** 2024సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన సందర్భంగా ఎన్నికలకు వినియోగించిన ఈవీఎంలను నెల్లూరు నగరంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలో గల ఈవీఎంలు భద్రపరిచే గోడౌన్‌కు తరలించారు.బుధవారం సాయంత్రం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ హరినారాయణన్ గోడౌన్‌లో ఈవీఎంలను భద్రపరిచి సీలు వేశారు.నెల్లూరు రూరల్,ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మలోల,ప్రేమ్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాస్,రసూల్,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తన గెలుపుకు సహకరించిన ప్రజలందరికి కృతజ్ఞతలు



**కందుకూరు జూన్ 5,ప్రభాతవార్త** కందుకూరు శాసనసభ్యునిగా తన గెలుపుకు సహకరించిన నియోజకవర్గ ప్రజలందరికి కృతజ్ఞతలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.బుధవారం ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారి పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు.స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను బారీమెజారిటీతో గెలిపించిన ప్రజలకు, ఇందుకు సహకరించిన తెదేపా,జనసేన,బీజేపీ కార్యకర్తలకు నాయకులుకు పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు.అదేవిధంగా ఈ రాష్ట్రంలో తెదేపా జనసేన బీజేపీ కూటమిని బారీగా గెలిపించిన రాష్ట్రప్రజలకు ముందుగా నమస్కారాలన్నారు.రెండన్నరేళ్లుగా ప్రజలు నాకు సహకరించిన ప్రజలు చిన్నవయస్సులో నన్ను నమ్మి 18500బారీమెజారిటీ కల్పించారు. ప్రధానంగా 7500మెజారిటీ ఇచ్చిన కందుకూరు పట్టణ వాసులకు ఎల్లపుడూ రుణపడి ఉంటానన్నారు.అలాగే అన్ని మండలాలలో కూడా టీడీపీని ఆశీర్వదించిన ప్రజలుకు టీడీపీ క్లస్టర్,గ్రామ,ఇన్‌చార్జీలకు మండలఅధ్యక్షులుకు నాతో కలిసి పనిచేసిన కార్యకర్తలకు పేరుపేరునాకృతజ్ఞతలన్నారు. నియోజకవర్గంను కక్షలుకార్పణ్యాలకతీతంగా శాంతిభద్రతలు పరిరక్షిస్తానని మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌కు సూచించారు.సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఎదో జరిగిపోతుందన్న భ్రమలను తొలగిస్తానని తెలిపారు. మూడంచల భద్రత కల్పిస్తానన్నారు.డంపింగ యార్డు డ్రైనేజి,వాటర్ రాళ్లపాడు నీటి జలాలు మళ్లింపు తదితర సమస్యలపై దృష్టిసారిస్తానన్నారు. పారిశ్రామికరంగాన్ని ముందుకు తీసుకెళ్తానని, ఉద్యోగఅవకాశాలు కల్పిస్తానని తెలిపారు.తను ఈ రోజు ఈ సీట్లో కూర్చోడనికి అవకాశం కల్పించి, మినిట్ టు మినిట్ నన్ను వెన్ను తట్టి ముందుకు నడిపించిన యువనాయకుడు లోకేష్‌కు కృతజ్ఞతలని నాగేశ్వరరావు అన్నారు. నాగేశ్వరరావు మంచివాడు అనేవిధంగా ప్రవర్తిస్తానని భరోసా ఇచ్చారు.ఎపుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలిచేవిధంగా పనిచేస్తాను. అధికారమదంతో ప్రవర్తిస్తే జగన్‌కు ప్రజలు ఏపాటి గుణపాఠం నేర్పించారో అందరికి తెలుసు.అధికారంను అడ్డుపెట్టుకొని అరాచకాలు సృష్టించిన వైసీపీకి ప్రజలు 151సీట్లకి బదులు 11సీట్లిచ్చినసంగతి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకులు బెజవాడ ప్రసాద్,డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు,మండల టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,మాదాల లక్ష్మీనరసింహం, వేముల గోపాలరావు,నార్నె రోశయ్య, ఉన్నం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి : సీఈఓ జిజె రావు



**ముత్తుకూరు,జూన్5,ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టులో పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజెరావు వెల్లడించారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదాని కృష్ణపట్నం పోర్టు అడ్మిన్ బిల్డింగ్ నుండి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పార్కు వరకు ఉద్యోగులు ర్యాలీ చేసి పర్యావరణాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆయన అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని,నిరంతరం పర్యావరణ పరిరక్షణకు ఆదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని ఆయన తెలిపారు.మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలను చేపడుతుందన్నారు.రాబోయే రోజుల్లో పోర్టు పరిసర ప్రాంతాల్లో పెద్దఎత్తున వనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ప్రతిభ చూపిన వారికి అవార్డులను ప్రధానం చేయడం జరిగింది.పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పోర్టు ఉద్యోగులు 500మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఓఓ రాజన్‌బాబు,అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ,ఈహెచ్ఎస్‌హెడ్ వేణుగోపాల్‌రెడ్డి,కార్పొరేట్ అఫైర్స్ హెడ్ వేణుగోపాల్,మృత్యుంజయ రామ్,వివిధ విభాగాల హెచ్ఓడీలు,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## నుడా చైర్మన్ పదవికి ముక్కాల రాజీనామా



**నెల్లూరు,జూన్5 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి(నుడా) చైర్మన్ పదవికి ముక్కాల ద్వారకానాద్ బుధవారం రాజీనామా చేశారు.బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. నుడా చైర్మన్ పదవికి తాను రాజీమానా చేస్తునట్లు వెల్లడించారు.తమ పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తనకు ఇచ్చిన అధికారాన్ని నిస్వార్ధంగా ప్రజా సేవ చేసేందుకు వినియోగించానని, నుడా చైర్మన్‌గా పనిచేసిన కాలంలో తనకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనపై ఉన్న నమ్మకంతో రెండో సారి కూడా నుడా చైర్మన్‌గా అవకాశం కల్పించిన జగన్ మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అలాగే తన రాజీనామా లేఖను విజయవాడలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపించటం జరిగిందన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం జూన్ 5, ప్రభాతవార్త** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మంగళగిరి ఎమ్మెల్యే టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్చం ఇచ్చి విజయదుందుబి మోగించిన లోకేష్‌ను అభినందించారు. అదేవిధంగా కందుకూరులో గెలిచినందుకు నాగేశ్వరరావును సైతం లోకేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు దామా మల్లేశ్వరరావు,నార్నె రోశయ్య తదితరులు ఉన్నారు.

## దేవదేవుని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి లతోపాటు డిప్యూటీ నగర మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్‌లు బుధవారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేమిరెడ్డి దంప తులకు వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం భేడి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వేమిరెడ్డి దంపతులు 101 కొబ్బరికాయ కట్టి మొక్కు తీర్చుకున్నారు

# కార్యకర్తల సంక్షేమానికి 10 కోట్లు

### రూ. 20 లక్షల 50 వేలు అందజేత



నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త అత్యవసర సమయాల్లో సహాయ సహకారాన్ని అందించేందుకు ప్రతి ఏడాది రూ. 10 కోట్లను వెచ్చిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో నగర ఎమ్మెల్యే పొంగూరు నారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ, షేక్ అబ్దుల్ అజీజ్, నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర, షరణిలు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలుపుకు కృషి చేసిన కార్యకర్తల కోసమే నారాయణ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 72 వేల పై చిలుకు మెజారిటీ ఇచ్చినందుకు వారి రుణం తీర్చుకునేందుకే ట్రస్ట్ ఏర్పాటు చేశానన్నారు. నా విజయానికి నగరంలో మహిళా శక్తి టీంతో పాటు మహిళా కార్యకర్తలు బూత్ కార్యకర్తలు డివిజన్ ఇన్చార్జిలు ఎంతో కష్టపడ్డారన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు వారి కుటుంబంలోని ఎంపికైన ఆపద వస్తే ఈ సహాయాన్ని ఆ కార్యకర్త కుటుంబంలోని తల్లి కానీ తండ్రికి కానీ అక్కా చెల్లెళ్లు అన్నదమ్ములకు కానీ సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా నలుగురు కార్యకర్తలకి నారాయణ ట్రస్ట్ ద్వారా రూ.20 లక్షల 50 వేలు అందజేసారు. ఈ ట్రస్ట్ ఏర్పాటు ఆలోచన నా భార్య అయినా రమాదేవిదేనని అన్నారు. అయితే నాకు కూడా ఈ ఆలోచన గత ఎన్నికల్లోనే వచ్చిందని తెలిపారు. దానిని నేడు నాకు భారీ మెజారిటీ ఇచ్చిన కార్యకర్తలకు అందించాలని ఆలోచనలతో ఈ ట్రస్ట్ ద్వారా సహాయ సహకార అందించేందుకు నా కుటుంబం మొత్తం ముందున్నామని తెలియజేసారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ , నారాయణ విద్యా సంస్థల జిఎం విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అబ్దుల్ అజీజ్ నారాయణ కుటుంబ సభ్యులు తెలియజేసారు.

## భాస్కర్ రెడ్డిని సన్మానించిన టిడిపి యూత్ లీడర్స్



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు నగర నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఘన విజయం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ యూత్ లీడర్స్ బుధవారం స్థానిక హరినాధపురంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వేమిరెడ్డిని యూత్ లీడర్ మంగ మూరు యశ్వంత్ రెడ్డి తదితరులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నారాయణ గెలుపు కోసం యూత్ లీడర్స్ కష్టపడి పనిచేయడం హర్షనీయమని వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పార్టీకి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు.

## లోకేష్‌ని కలిసిన రవిచంద్ర



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త - వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ శాసన మండల సభ్యుడు బుధవారం విజయవాడలోని ఉండవల్లిలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కేని అందజేశారు. లోకేష్ ఎమ్మెల్యేగా గెలిచిన తరుణంలో రవిచంద్ర ఆయనకి శుభాకాంక్షలు తెలియజేసారు.

## సంఘవిద్రోహ శక్తుల, అరాచక శక్తుల ఆటకట్టించి కావలికి ప్రశాంతత కల్పిస్తాం !



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త** కావలి వైసిపి ఐదేళ్ళ పాలనలో పెంచిపోషించిన సంఘవిద్రోహ శక్తుల్ని, అరాచక శక్తుల ఆటకట్టించి కావలి ప్రశాంత వాతావరణంలో పయనించేలా పాటుపడతానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తనదైన శైలిలో మాట్లాడారు. ఈ ఎన్నికల లో ఒక్కసారి అవకాశం కల్పించాలని, కావలిని కాపాడుకుందామని తాను ప్రజలను కోరడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, యువనాయకుడు నారా లోకేష్‌లపై వున్న అభిమానం, తన మీద చూపిన ప్రేమ, నమ్మకంతో కావలి నియోజకవర్గ ఓటర్లు అతి పెద్ద మెజార్టీ ఇచ్చి దీవించారన్నారు. కావలి ప్రజల ఆశలు, ఆకాంక్షల్ని వమ్ము చేయన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి పాలనలో కావలి గంజాయికి అడ్డాగా మారిందన్నారు. క్రికెట్ బెట్టింగ్, సింగిల్ నెంబర్ లాటరీలు, రౌడీయిజం, దాడులు పేట్రేగిపోయా యన్నారు. కావలి సహజ సంపదను దోపిడీ చేయ డంతో పాటు దౌర్జన్యాలు, బెదిరింపులు, తప్పుడు కేసులు, అసాంఘిక కార్యకలాపాలను పెంచి పోషించారన్నారు. సమాజానికి ఫోర్త్‌ఎస్టేట్‌గా వున్న మీడియా గొంతు నొక్కి, పాత్రికేయులపై దాడులు నిర్వహించి బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులను పెట్టుకొని సమాజం సిగ్గుపడేలా నీచాతి నీచంగా పోస్టులు పెట్టించారని దుయ్యబట్టారు. ధనబలం, రాజకీయ బలం, రౌడీ బలం ప్రతాప్‌రెడ్డి ముందు తాను సరిపోనన్నారు. అయితే టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, ప్రజల అండతో తాను అవమానాలన్ని దిగమింగి రాజకీయ కురుక్షేత్రంలో ముందుకు నడిచానన్నారు. తనకు, తన కుటుంబానికి ఎన్నో బెదిరింపులు వచ్చాయన్నారు. అయినా మనోనిబ్బరంతో ముందుకు నడిచానన్నారు. అయితే ఇవన్ని గమనించిన కావలి నియోజకవర్గ ఓటర్లు తనను అక్కున చేర్చుకొని కావలి చరిత్రలో లేని విధంగా 30 వేల 948 ఓట్ల మెజార్టీ తనకు కల్పించారన్నారు. కావలి నియోజకవర్గ ఓటర్లకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు.తాను తక్కువ సమయంలో అందరిని కలవలేకపోయినా తన తరపున టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఓటర్లను కలిసి కష్టపడ్డారన్నారు. ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగిందన్నారు. అందువల్లే ఇంత పెద్ద మెజార్టీ వచ్చిందన్నారు. అంతేకాకుండా వైసిపి పాలన అరాచకాలకు తట్టుకోలేక తనకు ప్రజలు పట్టంకట్టారన్నారు.

సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా... కావలి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలన్న తపనతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. తాను పట్టణానికి, మండలాలకు అక్కడ వున్న సమస్యల్ని పరిష్కరించేందుకు మేనిఫెస్టోని తయారు చేసి ఓటర్లకు అందజేయడం జరిగిందన్నారు. తనకు వ్యక్తిగత ఆలోచనలు ఏమి లేవన్నారు. తాను ముందుగా వాగ్దానం చేసినట్లు తుమ్మలపెంట రోడ్డు వేయిస్తానన్నారు. తాగునీటి సమస్యకు శాశ్విత పరిష్కారం కల్పిస్తానన్నారు. అమృత పథకాన్ని పూర్తి స్థాయిలో పూర్తి చేసి ట్యాంకర్ల సరఫరాకు అడ్డుకట్టవేస్తానన్నారు. అలాగే పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్ది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. కావలి ట్రంకురోడ్డు నిర్మాణం, బైపాస్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తానన్నారు. అందరి సహకారంతో అభివృద్ధి బాటలో పయనిస్తానని కావలికి మంచిపేరు తెస్తానని కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఏ సమస్య వున్నా తన దృష్టికి తేవాలని తెలిపారు. తనకు ఎంత మెజార్టీ వచ్చిందో అన్ని మొక్కల్ని నాటి పచ్చదనం, పరిశుభ్రతకు పాటుపడతానన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, కావలి నియోకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి నేతలు బాలగురు స్వామి,ఏగూరి చంద్రశేఖర్, తిరివీధి ప్రసాద్, రహీం, ఆత్మకూరి నాగరాజు, దేవరకొండ శ్రీనివాసులు, గుండ్లపల్లి శివాజీ, ఖాదర్‌బాషా, చవల రామకృష్ణ, హాజరత్, శివ, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గేమ్ చేంజెర్స్ ప్రజలే
## జనసేన, సిపిఎం, బిజేపి నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త - వైద్యం** గేమ్ చేంజర్స్ అంటే ప్రజలేనని అందుకు నిదర్శనం ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో నా గెలుపే అని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో ఓటమి గెలుపు అనేది ప్రజలపై ఆధారపడి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని ఎన్నడూ వారు అశ్రద్ధ చేయరని, వారిని భుజస్కందాలపై మోస్తారానడంతో ఏమాత్రం అతిశయోక్తి లేదన్నారు. ఈ ఎన్నికలలో నన్ను రాజకీయంగా దెబ్బతీసేందుకు నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా సోషల్ మీడియాలో అనేక రకాల పోస్టింగులు పెట్టారని ఆయన ఆరోపించారు. అలాంటి వారికి ప్రజలే చెప్పుతో కొట్టినట్టు వారికి సమాధానం చెప్పి నన్ను భారీ మెజార్టీతో గెలిపించారన్నాడు. గతంలో ఒకే నియోజకవర్గంలో నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేలుగా జిల్లాలో ముగ్గురు ఎన్నికయ్యారని వారిలో నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కలికి యానాది రెడ్డిలు ఉండగా మూడో వ్యక్తిగా నాకు ఆ అవకాశాన్ని ప్రజలు కల్పించారన్నారు. మూడవ సారి ఎన్నికలలో నా ప్రత్యర్థి ఆదాల ఏదో చేస్తారని అందరూ మాట్లాడారని, ఆయన గేమ్ చేంజెస్ అయిన ప్రజలు ఆదాల ప్రభాకర్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలవకుండా చేస్తామని చెప్పిన వారి ప్రయత్నాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలలో రాజకీయ విలువలు పాటించకుండా నా వ్యక్తిత్వాన్ని హననం చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. వ్యక్తిత్వాలు బలహీనతల గురించి నేను మాట్లాడి ఉంటే ఆదాల తల ఎక్కడ పెట్టుకునేవాడో తెలియదన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసమని అడ్డ దారులు తొక్కే వ్యక్తిత్వం నాకు లేదన్నారు. కుట్రలు, కుతంత్రలు నాకు తెలియదని ముక్కు సూటిగా నడిచే వ్యక్తినని ఆయన వివరించారు. నేను వైసిపి నుంచి బయటకు వచ్చిన తర్వాత ఎన్నో ఇబ్బందులు పడ్డానని తెలియజేసారు. ఆ తర్వాత ఏకంగా జగన్‌తోనే పోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. పిపీలతో పోరాటం చేయడం చాలా సులభం ప్రజల అండ ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించానని వెల్లడించారు. ఎన్నికల్లో టిడిపి నేతలు అంతా పాలు, నీళ్లలా కలిసి పనిచేశారన్నారు. బిజేపి, జనసేన నాయకులు కూడా ఎన్నికల్లో బాగా సహకరించారని చెప్పారు. వామపక్షాల భావజాలం కలిగిన వారు కూడా నాకు మద్దతు ఇచ్చారని, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మంది వైసిపి నేతలు నాకు సహకరించారని, వారికి నా కృతజ్ఞతలు తెలిపారు. వారు నాకు చేసిన సహాయాన్ని గుర్తుంచుకుని నా సహాయ సహకారాలు వారికి అందజేస్తానన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వేధింపులు, కక్షసాధింపులకు దిగవద్దని మా పార్టీ నాయకులను కోరుతున్నా నా నిర్ణయాన్ని అలుసుగా తీసుకోవద్దని వైసిపి నాయకులను కోరుతున్నానని కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. డ్రగ్స్, సిలికా, మైన్స్, క్రికెట్ బెట్టింగ్స్, పేకాట ఎన్నో అక్రమాలకు వైసిపి నాయకులు పాల్పడ్డారని తెలియజేసారు. ఇప్పటికైనా వారు మారి వాటికి స్వస్తి పలకాలని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడటం సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్స్ పెట్టే వారిని సహించబోమని హెచ్చరించారు. దళితుల, దేవాలయ భూములను ఆక్రమించిన ముగ్గురు కార్పొరేటర్లు వవెంటనే దానిని ఖాళీ చేయాలని లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కోటంరెడ్డి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ మూడో సారి గెలుపుకు ప్రధాన కారణమైన వ్యక్తి నా తమ్ముడైన, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అని నా నుంచి నా సోదరుడుకు ఏలాంటి సహాయ సహకారాలు లేకపోయినా నేను ఎమ్మెల్యేగా గెలుపొందానంటే రూరల్ నియోజకవర్గంలో అందరిని ఏకతాటిపైన నిలబెట్టిన వ్యక్తి నా సోదరుడని నా భార్య బిడ్డలకంటే నా సోదరుడు ముఖ్యమన్నారు.

## దేశ చరిత్రలోనే టీడీపీ ఘన విజయం



**సైదాపురం, జూన్ 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశ చరిత్రలోనే తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిందని మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో భారీగా గెలుపొందిన నేపథ్యంలో మండలంలోని సైదాపురం, తుమ్మలతలుపూరు, మర్లపూడి, పోతేగుంట తదితర గ్రామాల్లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మర్లపూడి గ్రామంలో తిరుపతి పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కట్టా మోహన్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గత రెండేళ్ల క్రితం టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అసెంబ్లీలో ప్రకటిస్తూ ఈ సభ గౌరవ సభగా మారినప్పుడే ముఖ్యమంత్రిగా గెలుపొంది పమాణ స్వీకారం చేసి ప్రజలకు సేవ చేస్తానని ప్రకటించారని ఆయన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. అదే విధంగా వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెమ్మసాని దిలీప్ చౌదరి, వరిగొండ్ల సురేంద్ర, మండల పార్టీ ఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వరరెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్వయంభూ శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవం



**ఉలవపాడు, జూన్ 5, ప్రభాతవార్త :** ఉలవపాడులోని స్వయంభూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ ప్రధమ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉదయం 6గంటలకు మహా గణపతి పూజ నిర్వహించగా, 7 గంటల నుండి 10గంటల వరకు పంచామృత అభిషేకం, 12గంటలకు విగ్రహ ప్రతిష్ఠ దాతలు రాచగల్లు కృష్ణారావు- వరలక్ష్మీ దంపతులచే స్వామివారికి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా ఆలయ పూజారి రాచగల్లు గోపికృష్ణ స్వామివారు జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని చూడడానికి భక్తులు పలు గ్రామాల నుండి తరలివచ్చారు. తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పూజారి గోపికృష్ణ స్వామి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

## కాకర్లను అభినందించిన జూపల్లి



**వింజమూరు, జూన్5, ప్రభాతవార్త :** ఎన్నికల్లో విజేతై బుధవారం వింజమూరుకు వచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ , చేబ్రోల్ వసంతకుమార్ , మంచాల శ్రీనివాసులు నాయుడులు కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో వింజమూరు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరారు. గత 40 సంవత్సరాలుగా మొదటి సారి పోటీచేసి గెలుపొందిన వ్యక్తిగా సురేష్ నిలిచారన్నారు. వింజమూరు మండల కేంద్రంగా ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలందించారని అభినందించారు. ఈకార్యక్రమంలో పప్పూరి వెంకటరత్నం, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ రఫి, సుభాని, భోజనపు ఆనంద్, నీలం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లను అభినందించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నేతలు



**వింజమూరు, జూన్5, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన కాకర్ల సురేష్‌ను బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు కలిసి శాలువాలు, పూలమాలలతో అభినందించారు. ఈసందర్భంగా ఎంఎస్‌పి జాతీయ నాయకుడు గొల్లపల్లి శ్రీనివాసులు మాదిగ, జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ మాదిగలు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఇప్పటివరకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించిన సేవలు అమోఘమని, నేటి నుండి ఎమ్మెల్యేగా ఈప్రాంత పేద, బడుగు, బలహీన వర్గాల వారిని అక్కున చేర్చుకొని ఉదయగిరి నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చాలని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్న పిలుపుతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు కూటమి అభ్యర్థుల విజయానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. తమ కృషి , శ్రమ వృధా కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు మోహన్‌రావ్, బాలగురవయ్య, జి.సింహాద్రి, జి.సుధాకర్, ఎం.సుజాత, జి.ఆనంద్, ఎన్.వెంగళరావ్, ఎం.తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డికేలో పర్యావరణ దినోత్సవ వేడుకలు




**నెల్లూరు, జూన్5 ప్రభాతవార్త-విద్య :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాని న్ని పురస్కరించుకుని నగరంలోని స్థానిక డికే జూనియర్ కళాశాలల్లో జాతీయ సేవా పథకం విభాగాల ఆద్వర్యంలో మెక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు మాట్లాడుతు మెక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజలు ఉద్యమంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బంది ప్రాంగణంలో మెక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కే.కొండయ్య, కరుణ కుమారి, ప్రసన్న, భారతి, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, వెంకట్రావు, రవీంద్రనాద్, శ్రీదేవి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఇంటూరి వ్యూహం : ఎమ్మెల్యేగా నాగేశ్వరరావు సామాన్యకార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే దాకా




**వలేటివారిపాలెం జూన్ 5,ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండలంలోని బడేవారిపాలెంకు చెందిన ఇంటూరి నాగేశ్వరరావు అనేక ఆటుపోటుల అనంతరం కందుకూరు ఎమ్మెల్యేగా 19063ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.ఈ మేరకు కందుకూరు సబ్‌కలెక్టర్, ఎన్నికల అధికారి విదా ్యదరి ప్రకటించారు.ఇందుకోసం ఆయన చేపట్టిన ఊ్యహం పలించింది.కందుకూరు చరిత్రలో ఎమ్మెల్యేగా గెలుపొందినవారిలో యువకుడు గావడం గమనార్హం.మరియు మునుపెన్నడూ ఏ పార్టీకి రానంత మెజారిటీ ఆయన సాదించారు.25సంవత్సరాల తరువాత కందుకూరు గడ్డమీద టీడీపీ జెండా రెపరెపలాడించారు.దీంతో ఒక సామాన్యకుటుంబానికి చెందిన ఆయన ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. బడేవారిపాలెంకు చెందిన ఒక సాదారణరైతు ఇంటూరి సుబ్బారావు-వరమ్మ దంపతలుకు నాగేశ్వరరావు 47ఏళ్ల కిందట జన్మించారు. ఎటువంటి రాజకీయవారసత్వం లేని ఓ మద్యతరగతికి చెందిన నాగేశ్వరరావు తనస్వశక్తితో అంచెలంచెలుగా ఎదిగారు. కాలేజిస్థాయి విద్యాభ్యాసనంతరం కలవళ్లకు చెందిన సౌజన్యను వివాహమాడారు.ప్రస్తుతం ఈయనకు ఇద్దరు కుమారులున్నారు.తొలుత వ్యవసాయపనుల్లో నిమగ్నమయ్యారు.పొగాకు ఉత్పత్తి,మార్కెటింగ్‌లో అనుభవం గడించారు.2018లో ఈయన సతీమణి సౌజన్య గ్రామసర్పంచ్‌గా పనిచేశారు.ఆ సమయంలో అప్పటిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మే 17,2018లో బడేవారిపాలెం నిర్వహించిన గ్రామఅభివృద్దిపనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.తదుపరి హైదరాబాదు వెళ్లి రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో నిమగ్నమైనారు. 2019సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఓడి పోవడంతో కందుకూరులో టీడీపీకి దిక్కులేకుండా పోయింది.కార్యకర్తలు చిల్లా చెదరయ్యారు. ఈ నేపద్యంలో చంద్రబాబునాయుడు ఆదేశాలతో నాగేశ్వరరావు కందుకూరు ఇన్‌చార్జీ పదవిచేపట్టారు.సుమారు రెండేళ్లకి పైగా ప్రజల్లో పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు.గత ఏడాది తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జనగళం కార్యక్రమం సందర్భంగా వలేటివారిపాలెం వచ్చారు. ఈ సమయంలో నాగేశ్వరరావు సభాకార్యక్రమాల నిర్వహణతీరును లోకేష్ మెచ్చుకున్నారు.కందుకూరు టికెట్ నాగేశ్వరరావుకే అన్న సంకేతాలు వెలువడ్డాయి.

**ఆటుపోటుల మద్య టికెట్ కేటాయింపు :** కందుకూరు ఎమ్మెల్యే టికెట్ కేటాయింపులో పలు ఆటుపోట్లు ఎదురయ్యాయి.అయినా నాగేశ్వరరావు ఎక్కడా అదరలేదు.బెదరలేదు. తన పని తానుచేసుకుంటూ పోయారు.చాలా మంది సీనియర్లు టికెట్‌కోసం పోటీ పడ్డారు. పైరవీలు చేశారు. అన్ని అడ్డంకులు తొలగి నాగేశ్వరరావుకే టికెట్ ఖరారైంది.అనంతరం ఈయనకు టికెట్ రద్దు చేయాలని పలువురు అదిష్టానానికి విజ్ఞప్తిచేశారు.ఇందుకోసం గ్రామాల్లో కార్యకర్తలను సమీకరించారు.సభలు సమావేశాలు,ప్రచారాలు చేపట్టారు.ఇందులోబాగంగా టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ తాను ఇండిపెండెంటుగా పోటీచేస్తానని బీష్మించారు.ఈ మేరకు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఇందుకు మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్ సైతం మద్దుతు ప్రకటించారు. ఆ తరువాత ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి నాగేశ్వరావురాజేష్‌ల మద్య రాజీ కుదిర్చారు.దీంతో నాగేశ్వరరావుకు అడ్డంకులు తొలగిపోయాయి.

**తనదైనశైలిలో ప్రచారం :** నామినేషన్ అనంతరం ఆయన ప్రచారాన్ని తనదైన శైలిలో ముమ్మరం చేశారు.కందుకూరులో కార్యాలయాన్ని ఏర్పాటుచేసుకున్నారు. మంచి ఉత్సాహవంతులైన అనుభవిజ్ఞులైన నమ్మకమైన సిబ్బందిని నియమించుకున్నారు.ఎప్పటికప్పుడు తాజాగా సమాచారాన్ని ప్రజలకు అందించే ఏర్పాటు చేసుకున్నారు.నమ్మకమైన,కష్టపడి పనిచేసే కార్యకర్తలను మండలానికొకరిని నియమించారు.వారిద్వారా గ్రామాల్లో ఏమిజరుగుతుందో తెలుసుకుంటూ ఓటర్లును తనవైపుకు త్రిప్పుకున్నారు.వైసీపీ అభ్యర్థి బలహీనతలను అదిగమించారు.వైసీపీ కార్యకర్తలను అభిమానులును సైతం ఆకట్టుకోగలిగారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అన్ని సామాజికవర్గాలను కలుసుకున్నారు. తన సతీమణి సౌజన్యతో కలిసి తమ గెలుపుకు సహకరించాలని కోరారు.వారిని ఆలోచింపచేశారు.ఇందుకు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ఆయనకు పూర్తి సహాయసహకారం అందించారు.ప్రదానంగా బీసీఎస్సీలును కదిలింపచేశారు. కందుకూరులో మునుపెన్నడూ టీడీపీకి ఓటువేయని వర్గాలను సైతం ఆయన తన వైపుకు త్రిప్పుకోగలిగారు. 5మండలాల్లోని ఈవీఎంల ద్వారా 17813ఓట్లు, పోస్టల్‌బ్యాలెట్ ద్వారా 1250వెరసి 19063ఓట్ల ఆదిక్యతలో గెలుపొందారు. ఈమేరకు కందుకూరు సబ్‌కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి విద్యాదరి నాగేశ్వరరావును కందుకూరు ఎమ్మెల్యేగా గెలిచినట్లు ప్రకటించారు.

**వలేటివారిపాలెంలో :** మండలపార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు కొంకా రమేష్, వలేటి మధు, హర్ష,ఎంపీటీసీ నరసింహం,సొసైటీ నరసింహం తదితరులంతా ఐక్యంగా కష్టపడి ఐక్యంగా పనిచేశారు.వైసీపీ నేత మాజీ సర్పంచ్ గురిజాల కిష్టయ్యతోపాటు పలువురిని టీడీపీలోకి ఆహ్వానించారు.వైసీపీకి కంచుకోటగా ఉన్న చుండి గ్రామంలో టీడీపీకి మెజారిటీ తెచ్చారు.పశ్చిమప్రాంతంలో వైసీపీ మెజారిటీని తగ్గించారు.చివరకు మండలలో 2679ఓట్లు ఆదిక్యత సాదించారు.

## పోల్‌మేనేజ్‌మెంట్ స్కిల్స్‌ను ఉపయోగించిన తెదేపా

**మండలంలో టీడీపీ హవా : ఇంటూరికి 2679ఓట్ల ఆదిక్యత**

**వలేటివారిపాలెం జూన్ 5,ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సాదారణ ఎన్నికల లెక్కింపులో వలేటివారిపాలెంలో టీడీపీ హవా కొనసాగింది.ఇందుకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఊ్యహం పలించింది. మేనేజ్‌మెంటు స్కిల్స్‌ను బాగా ఉపయోగించుకున్నారు.దీంతో మండలంలో టీడీపీ 2679ఓట్ల ఆదిక్యత సాదించింది. ఇందుకు అభ్యర్థి నాగేశ్వరరావు నిర్వహణా విదానమేనని పలువురు విశ్లేషిస్తున్నారు.కార్యకర్తలను పూర్తిస్థాయిలో పనిచేయించ గలిగారు. మండలపార్టీ అధ్యక్షుడు మాదాల నరసింహం, ఇంటూరి రంగారావు,వలేటి మధు,ఎంపీటీసీ నరసింహం,కొంకారమేష్,పొడపాటి నరసింహం తదితరులు తీవ్రంగా కృషిచేశారు.మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి వైసీపీ అభ్యర్థికి బుర్రాకు ఓటేస్తే కలిగే నష్టాలను,టీడీపీనాగేశ్వరరావుకు ఓటేస్తే కలిగే లాభాలను వివరించారు.చంద్రబాబును ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. పోల్‌మేనేజ్‌మెంట్‌స్కిల్స్‌ను బాగా ఉపయోగించారు. తద్వారా పశ్చిమప్రాంత గ్రామాల్లో వైసీపీ ఓటుబ్యాంకును తగ్గించగలిగారు. టీడీపీకి పట్టున్న తూర్పుప్రాంత గ్రామాల టీడీపీ ఓట్లును బాగా పెంచారు.ఇందులో బాగంగానే ఎపుడూ సుమారు 250ఓట్లు వైసీపీకి మెజారిటీ వస్తున్న చుండిలో ఈ సారి టీడీపీకి 170ఓట్లు ఆదిక్యత సాధించారు.అదేవిధంగా మిగిలిన గ్రామాల్లో వైసీపీ మెజారిటీని తగ్గించారు.దీంతో టీడీపీకి వలేటివారిపాలెంలో 760,లింగపాలెంలో 88, చుండిలో 170 పోలినేనిపాలెంలో 66,కూనిపాలెంలో 192.కొండసముద్రంలో 217,శాఖవరంలో 392, పోకూరులో 405,బడేవారిపాలెంలో 223,నూకవరంలో 55,అత్తంటివారిపాలెంలో 283,శింగమనేనిపల్లెలో 316,నలదలపూరులో 253,కలవళ్లలో 251ఓట్లు టీడీపీకి మెజారిటీ వచ్చింది. అదేవిధంగా వైసీపీకి పోలినేనిచెరువులో 123, అంకభూ పాలపురంలో 82,కాకర్లపాలెంలో 181,అమ్మపాలెంలో 74, బంగారక్కపాలెంలో 26,అయ్యావారిపల్లెలో 135,కాకుటూరులో 247ఓట్లు వచ్చాయి. గెలుపుకు కృషిచేసిన ప్రతికార్యకర్తకు నాయకులకు ఓటర్లుకు ఇంటూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## కావలి ప్రజల తీర్పును శిరసావహిస్తాం !



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త :** కావలి ప్రజల ప్రజా తీర్పును శిరసావహిస్తానని, కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డికి అభినందనలు తెలుపుతున్నానని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానన్నారు. తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా వుంటానన్నారు. జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. అయితే ఇలాంటి తీర్పు ఇవ్వడం బాధాకరమన్నారు. కావలి నియోజకవర్గంలో తాను ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మిగిలిన పనులను అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పూర్తి చేయాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పవన్‌కళ్యాణ్‌లకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఓటమి చెందామని ఎవరు దిగులు పడవద్దని వైసిపి నేతలు, కార్యకర్తలు ప్రజలకు అండగా వుంటూ సేవ చేయాలన్నారు. గెలుపోటములు సర్వసాధారణమన్నారు. తనకు కావలి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయమన్నారు. వైసిపి నేతలు, కార్యకర్తలు ఎవరు వివాదాలకు తావు ఇవ్వవద్దన్నారు. అభివృద్ధికి సహకరించాలన్నారు.

## జనంతో కిక్కిరిసిన ఎమ్మెల్యే కావ్య నివాసం



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త :** కావలి ముసునూరులోని టిడిపి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాసం జనంతో కిక్కిరిసిపోయింది. బుధవారం తెల్లవారుజాము నుంచి రాత్రి దాక కావలి, ఉదయగిరి నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు అభినందనల వెలువల్లో ఆ ప్రాంతం మునిగింది. తండోపతండాలుగా ప్రజలు తరలివచ్చి కావ్య కృష్ణారెడ్డిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ముంచెత్తి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే కావ్య నివాస ప్రాంతం కోలాహలంగా మారింది.ఎమ్మెల్యేగా పోటీ చేసిన మొదటి ప్రయత్నంలోనే కావ్య భారీ మెజార్టీ సాధించి కావలి ప్రజల మన్ననల్ని చూరగొన్నారని అభినందించారు. ఎమ్మెల్యే కావ్య ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి ధన్యవాదాలు తెలిపారు.

## నీట్ ఫలితాల్లో విశ్వసాయి విజయకేతనం



**నెల్లూరు, జూన్5 ప్రభాతవార్త-విద్య :** ఎన్‌టిఏ విడుదల చేసిన జాతీయస్థాయి నీట్-2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక విశ్వసాయి కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి విజయకేతనం ఎగురవేశారు. ఎం.దీక్షిత 658 మార్కులు, కే.ప్రేమ్‌సాయి 636మార్కులు, ఎం.యశ్వంత్‌కుమార్ 632మార్కులు, కే.పూజిత626 మార్కులు, గురు చంద్రిక 625మార్కులు, సాయి శ్రియ620 మార్కులు, పిశ్లోకారెడ్డి 612మార్కులు, జి.సత్యకార్తికేయ శర్మ 600 మార్కులు సాదించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో 110మంకి పైగా విద్యార్థులు ఎంబిబిఎస్‌కు ఉచిత సీటు కు అర్హత సాధించటం జరిగిందన్నారు. ఒకే కళాశాల నుండి 110మంది ఈ ఘనతను సాధించటం జిల్లాకే గర్వకారణమన్నారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు , విద్యార్థుల తల్లిండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు కృసిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కృష్ణమోహన్, చైర్ పర్సన్ రుక్మిణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రాజకీయానికి బుద్ధి చెప్పిన రాష్ట్ర ప్రజలు



**విడవలూరు, జూన్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలు అవినీతి రాజకీయం ఐదేళ్లలో నడిపించిన జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పారు.ఎక్కడ చూసిన మహిళలపై దాడులు,కూసులు,హత్యలు చేసినా వ్యక్తికి మరలా ముఖ్యమంత్రి పీఠం ఎలా కడతారు అని మండల కేంద్రం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నాయకులు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో డిపాజిట్లు కూటా లేకుండా ప్రజలు వైకాపా పార్టీని చిత్తు చిత్తుగా ఓడించిన ప్రజలు ఎన్డీఏ కూటమి పెద్దలు ప్రధానమంత్రి మోడా,చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ వైకాపాకు వారి సత్తా చూపించి రాష్ట్రంలో 164 అసెంబ్లీ స్థానాలు సాధించారని తెలియజేశారు.కోవూరు నియోజకవర్గంలో ప్రసన్న కుమార్ రెడ్డిపై వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 52,000 పైగా మెజార్టీతో సాధించి గెలిపొందారు.కోవూరు నాయోజకవర్గం నాయకులు,కార్యకర్తలు నడుం బిగించి ప్రశాంతి రెడ్డి గెలుపు కోసం పోరాడిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం టిడిపి గెలుపొందిన విజయోత్సవ సంభరాలు ఘనంగా జరుపుకున్నారు.కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పాశం శ్రీహరి రెడ్డి,చెముకుల కృష్ణ చైతన్య,శ్రీనివాసులు,రాము,సమాధి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు చరిత్ర తిరగరాశిన కూటమి ఘన విజయం



**కందుకూరు, జూన్ 5,ప్రభాతవార్త :** కందుకూరు రాజకీయ ముఖ చిత్రం కొత్త చరిత్రకు కూటమి విజయం నాంధి పలికింది. కందుకూరులో గతంలో ఎన్నడూలేని విధంగా కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన ఇంటూరి నాగేశ్వరరావు 2 దశాబ్దాల తర్వాత 18,558ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్,వైసిపి పార్టీలకు కంచుకోటగా ఉన్న కందుకూరు రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా 2024 ఎన్నికలలో మారిపోయింది.చరిత్ర లో ఇప్పటి వరకు ఎవరికీరాని మెజారిటీ కూటమి అభ్యర్థి ఖాతాలోకి చేరింది.సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన ఇంటూరి నాగేశ్వరరావు సామాన్యుడు.రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి,జనసేన,బిజెపి కూటమి సృష్టించిన సునామీలో వైసిపి కనుమరుగైంది.కూటమి ప్రభంజనంలో కందుకూరు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టినట్టయింది.ఇప్పటివరకు మహీధరరెడ్డి మాత్రమే షుమారు15వేల మెజారిటీతో అత్యదిక మెజారిటీతో కందుకూరు ఉంది.ఈ ఎన్నికలు ఆ మెజారిటీని చెరిపి కొత్త 18,558తోకొత్త చరిత్ర సృషించాయి.ఇంటూరి ఆఘనత దక్కించుకున్నారు.భవిష్యత్తులో ఇంక అంత మెజారిటీ సాధ్యమవుతుందా అనే చర్చకు ప్రస్తుత మెజారిటీరాజకీయ విశ్లేషకులకు పని కల్పించినట్లయింది.ఇక ఎన్నికల పలితాలు అనంతరం నెల్లూరు నుంచి కందుకూరు వస్తున్న ఇంటూరికి కూటమి శ్రేణులుఅడుగడుగునా స్వాగతం పలికారు.ఓగూరు వద్ద చల్లా శ్రీనివాసరావు ఇంటూరికి ఘన స్వాగతం పలికారు.గుర్రంపై విజయ సంకేతం చూపుతూ ఇంటూరికార్యకర్తల ఆనందంలో మునిగితేలారు. మహిళలు హరతులతో స్వాగతం పలికారు.తెలుగుదేశం, జనసేన,బిజెపి కార్యకర్తలు ఆనందంతో సంబరాలు లో బాణాసంచా కాలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## పొంగూరుకి శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిడిపి నేతలు



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త - వైద్యం :** సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన డాక్టర్ పొంగూరు నారాయణ నివాసంలో పార్టీ శ్రేణులు, అభిమానులతో, బుధవారం జన కోలాహలంగా మారిపోయింది. ఉదయం నుండి పలువురు ముఖ్యనేతలు, ప్రజలు, వేలాది మంది అభిమానులు, టిడిపి, జనసేన, బిజెపి క్యాడర్‌లతో భారీ సందడి నెలకొంది. గత మూడు దశాబ్దాల తర్వాత తొలిసారిగా నెల్లూరు సిటీలో టిడిపి జెండా ఎగరడంతో పాటు జిల్లా మొత్తం క్లీన్ స్వీప్ కావడంతో కూటమి శ్రేణులు ఆనందోత్సవాల్లో ఉన్నారు. ఈ క్రమంలో 72489 ఓట్ల అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను కలిసి అభినందనలు తెలియజేసేందుకు భారీగా ముఖ్య నేతలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. శాలువాలు, పూలమాలలు, భారీ గజమాలలు, బొకేలు, జ్ఞాపికలు, స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ముఖ్య నేతలంతా విచ్చేసి భారీ కేక్‌లను కట్ చేసి కంగ్రాట్స్ నారాయణ సార్ అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు. విచ్చేసిన కూటమి కేడర్‌ను, అభిమానులను నారాయణ పేరుపేరున పలకరించారు. తన విజయానికి కృషి చేసిన వారందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేసారు.

## ఉరుములతో కూడుకున్న వర్షం

**బిట్రగుంట, జూన్ 5 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో బుధవారం సాయంత్రం ఉరుములతో కూడుకున్న వర్షం కురిసింది. దీంతో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నైరుతి రుతుపవనాల వల్ల కొంత ఉపశమనం కలిగింది. వర్షం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.ఇదిలావుండగా మండలం లో పిడుగులు పడే అవకాశం వుందని రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయానికి వాతావరణ శాఖ సమాచారం అందించింది.

## సూరా వెంట టిడిపి నేతల సంబరాలు



**బుచ్చి, జూన్ 5, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గం తొలిమహిళా శాసనసభ్యురాలుగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలించిన సందర్బంగా టిడిపి నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి నాయకులు కేకున్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు ఆయనకు కేకు కట్ చేసి తినిపించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాపా వెంకటేశ్వర్లునాయుడు, జడ్పిటిసి సభ్యురాలు సూరా ప్రతిమ, కౌన్సిలర్ అందె ప్రత్యూషా, మాజీ జడ్పిటిసి సభ్యురాలు పుట్టా ధనలక్ష్మీ, సుమలత, పెనుబల్లి సర్పంచ్ ఒడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, మురళీ,శ్రావణ్, చెల్లాయపాళెం మురళీ,సర్దార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సూరా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు కోవూరు నియోజకవర్గం తొలి మహిళా శాసనసభ్యురాలుగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజయం సాధించడం ఒక అద్భుతమని అన్నారు. భగవంతుడు ఎవ్వరికి న్యాయం చేయాలో ఆయనకు తెలుసునని, ఖచ్చితంగా న్యాయం చేశాడని ఆయన వ్యాఖ్యానించారు. నాయకులందరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## కావ్య గెలుపుతో సంబరాలు నిర్వహించిన బొట్లగుంట



**కావలి రూరల్, జూన్ 5 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) అఖండ మెజార్టీతో శాసనసభ్యులుగా విజయం సాధించడంతో తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు బొట్లగుంట శ్రీహరినాయుడు ఆధ్వర్యంలో కావలి ముసునూరులోని తన నివాసం వద్ద విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఆనందాల్ని వ్యక్తం చేశారు. అనంతరం బొట్లగుంట శ్రీహరినాయుడు మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధించడం సంతోషంగా వుందన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ది కావ్య కృష్ణారెడ్డితోనే సాధ్యమని ప్రజలందరూ ఆయనను ఆశీర్వదించారన్నారు. ముసునూరు 15వ వార్డులో 550 మెజార్టీ రావడం జరిగిందని ఇంత మెజార్టీ ఇచ్చిన ఈ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కావ్య కృష్ణారెడ్డి సహకారంతో కావలి నియోజకవర్గం, నారా చంద్రబాబునాయుడు సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. తెలుగుయువత నాయకులు బొట్లగుంట శశిధర్, మాల్యాద్రి, ముసునూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడేందుకు విరివిగా మొక్కలు నాటాలి



**కావలి రూరల్, జూన్ 5 ప్రభాతవార్త :** రోజురోజుకు పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు తగ్గించాలంటే విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఫైర్ స్టేషన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలను తగ్గించడానికి మొక్కలు నాటాలని కోరారు. పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. వర్షాకాలం రాగానే మున్సిపాల్టీ తరపున రోడ్డు పక్కన ఖాళీ స్థలాలోనూ, అడవులలోనూ సీడ్ బాల్స్‌ను వెదజల్లుతారని అవి వర్షాలతో మొలకెత్తుతాయని తెలిపారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య, సహ అధ్యక్షులు రవికుమార్, కోశాధికారి మోపూరి వెంకయ్య, కార్యవర్గ సభ్యులు ఆదిశేషులు, గూడల శ్రీనివాసరావు, వై.వి.నాగేశ్వరరావు, ఓ.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యకుమార్‌ని సన్మానించిన శీపారెడ్డి



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజేపి కూటమిల అభ్యర్థిగా ధర్మవరంలో బిజేపి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు వై. సత్యకుమార్ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్బంగా ఆయనని బుధవారం ధర్మవరంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా బిజేపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి కలిసి శాలువా కప్పి సన్మానించారు. వంశీధర్ రెడ్డితో పాటు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

## మొక్కులు తీర్చుకున్న హరీష్ మిత్రమండలి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరు అసెంబ్లీ ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజయం సాధిస్తే స్థానిక పోలేరమ్మకు 101 టెంకాయలు కొడతామని హరీష్‌రెడ్డి మిత్రమండలి మొక్కు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా ప్రశాంతిరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో స్థానిక పోలేరమ్మ గుడి వద్ద కోదండరామ స్వామి దేవస్థానం చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టి ఈ కార్యక్రమానిన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, సుధాకర్ యాదవ్, హరీష్‌రెడ్డి మిత్రమండలి సభ్యులు ఉన్నారు.

## సోమశిలలో టిడిపి నేతల సంబరాలు



**అనంతసాగరం, జూన్5, ప్రభాతవార్త :** మండలంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడం తో బుధవారం సోమశిలలో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకులు ఏగు పెంచలయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ , హిల్‌కాలనీలో బాణాసంచాలతో భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా నాయకులు ఏగు పెంచలయ్య మాట్లాడుతూ రాక్షస పాలన పోయి రాముని పాలన వచ్చిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గెలుపుతో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుయువత మహిళా నాయకులు ఏగు రాధ, పార్థసారథి నాయుడు, ముక్కు పుల్లయ్య, ముక్కు నాగరత్నం, ఉదయగిరి శ్రీకాంత్, పొంగూరు మురళి, పోకల శ్రీనివాసులురెడ్డి, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు జిలానీ, గువ్వల పెంచలయ్య, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును అందిస్తాయి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధిక తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నానాటికి అడవులు అంతరించి పోవడం వలన పర్యావరణ పరిరక్షణకు హాని కలిగి సకాలంలో వర్షాలు కురవక ఎండలు ఎక్కువైపోతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ వారి ఇంటిలో కనీసం రెండు మొక్కలు నాటేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్బంగా అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గ్రామస్తులకు మొక్కలు ఎందుకు నాటాలి.. పర్యావరణ ఆవశ్యకతను తెలిపే విషయాలపై వారిలో అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## నూతన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలపై దృష్టి సారించాలని ఉపాధ్యాయుడు పి.రంగారెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులకు పేపర్‌తో బొమ్మలు తయారు చేయడం, ఫొటో ఫ్రేమ్స్ చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు గానూ ఇటువంటి పేపర్లతో బొమ్మలు చేసే కార్యక్రమాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వై. సురేంద్రరెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

## పుస్తకాల పంపిణీకి సిద్ధం




**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించి విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి–2 వై. చెంచులక్ష్మమ్మ పర్యవేక్షణలో సిద్ధం చేసి ఉంచారు. ఇంకా బ్యాగ్‌లు, షూలు, బెల్టులు, యూనిఫామ్‌లు రావాల్సి ఉందని, రాగానే మొత్తం వాటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

## పోస్టల్ బ్యాలెట్‌లోనూ వేమిరెడ్డి హవా



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ పూర్తికావడం జరిగింది. మొత్తం కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 334 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 24 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. చివరిగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తికావడం జరిగింది. మొత్తం కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 3170 పోస్టల్ బ్యాలెట్లు రాగా. అందులో ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి 2320 ఓట్లు పోల్ కాగా.. వైపీపీ అభ్యర్థిగా పోటీ చేసిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి 774 ఓట్లు పోల్ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కిరణ్‌కుమార్‌రెడ్డికి 31 ఓట్లు మాత్రమే పోల్ కాగా. బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసిన కె. అనిల్‌కు 24 ఓట్లు పోల్ అయ్యాయి. మొత్తం ఈవీఎంతో పాటు పోస్టల్ బ్యాలెట్‌తో వచ్చిన మెజార్టీ కలుపుకుని కోవూరు టీడీపీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డికి 54,583 ఓట్లు మెజార్టీ రావడం జరిగింది. జిల్లాలోనే అధిక మెజార్టీ నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణకు రాగా.. రెండవ స్థానాన్ని కోవూరు టీడీపీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డి కైవసం చేసుకుంది.

## పర్యావరణ పరిరక్షణపై ఇంజనీరింగ్ విద్యార్థులు దృష్టి సారించాలి



**గంగవరం(కోవూరు,)జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా ప్రజల్లో దీనిపై మరింత అవగాహన పెంచేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఐఐసీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రథమ బీటెక్ విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఐఐసీ విభాగాధిపతి డాక్టర్ పి. కుమార్‌బాబు మాట్లాడుతూ అడవులు పూర్తిగా అంతరించిపోవడం వలన వాతావరణంలో సమతుల్యం ఏర్పడి ఆశించిన మేర వర్షాలు పడక ఎండలు ఎక్కువైనాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మానవ మనుగడకు పర్యావరణ ప్రాధాన్యతపై ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## కిక్కిరిసిన సోమిరెడ్డి నివాసం : అభినందన వెల్లువలు

**మనుబోలు, జూన్ 5, ప్రభాతవార్త :** సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసం బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల అభినందనలతో కిక్కిరిసింది. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై 15వేల 999 ఓట్ల మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే. ఈ సందర్బంగా ఆయనను అభినందించి శుభాకాంక్షలు చెప్పేందుకు మనుబోలు మండలం నుండి నాయకులు, కార్యకర్తలు పోటెత్తారు. ఈ ప్రయత్నంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో తొక్కిసలాట జరిగాయి. ఒక్క సారిగా వచ్చిన జనాలతో సోమిరెడ్డి సైతం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అనేక మంది పుష్పగుచ్ఛాలు, పూలమాలలు గజమాలలతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ముంచెత్తారు. వెల్లువల వచ్చిన జనాల వల్ల నెల్లూరు గాంధీ నగర్ ప్రాంతం ట్రాఫిక్ జామ్ అయింది. ఎట్టకేలకు విజయబావుట ఎగరవేసిన సోమిరెడ్డి గురించే నియోజవకర్గంలో మాట్లాడుకోవడం కనిపించింది. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బుధవారం సాయంత్రం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును కలిసేందుకు బయలుదేరి వెళ్లారు. ఇంత పెద్ద ఎత్తున విజయం ఇచ్చిన నాయకులు, కార్యకర్తలకు సోమిరెడ్డి ధన్యవాదాలు చెప్పారు. టీడీపీ వైపు పందేలు కాసిన అనేక మంది నాయకులు, కొందరు వ్యక్తులు పందేలలో గెలవడం విశేషం. మండలంలో సోమిరెడ్డి గెలుపుతో టీడీపీ అధికారంలోకి రావడంతో తెలుగుదేశం పార్టీ మండల కేడర్‌లో జోష్ నింపింది.

## అంతర్మథనంలో వైకాపా నేతలు

**మనుబోలు, జూన్ 5, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఓటమి రాష్ట్రంలో వైకాపా ఓటమితో ఆ పార్టీ నాయకులు అంతర్మథనంలో పడ్డారు. మంగళవారం ఫలితాలు వెలువడినప్పటి నుండి అభ్యర్థుల కంటే వైకాపా కార్యకర్తలు, నాయకుల్లో దిగులు అలుముకుంది. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలకు అన్ని ప్రజలు తెచ్చి నవరత్నాలు అందించి అకౌంట్లలో డబ్బులు జమ చేసిన ఇంత భారీ ఓటమి వచ్చిందని వైకాపా నాయకులు, కార్యకర్తల్లో ఒక్కింత ఆందోళన కొనసాగింది. సర్వేపల్లి వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి నాయకులకు, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఎక్కడా అధైర్యపడవద్దని, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు దగ్గరగా ఉండాలని పిలుపునిచ్చారు. కాని ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసి ఇలా ఓడిపోవడం జీర్ణించుకోలేక ఉన్నారు. మరో ఐదు సంవత్సరాలు ఎలా గడపాలని దిగులు చెందుతున్నారు. అక్కడక్కడ నాయకులు, కార్యకర్తలు తమ ఓటమికి కారణాలను చర్చించుకుంటున్నారు.

## జాతీయ ఉపకార వేతనంకు ఎంపికైన కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు





**ఉలవపాడు, జూన్ 5, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనం(ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు పత్రిక ప్రకటనలో బుధవారం తెలియజేశారు. గత సంవత్సరం డిసెంబర్‌లో జరిగిన జాతీయ ఉపకార వేతన పరీక్షలో పాఠశాలకు చెందిన ఆసోది భానుప్రకాష్ రెడ్డి, కటారి శ్రీకన్య ప్రతిభ చూపి జాతీయ ఉపకార వేతనమునకు ఎంపికయ్యారు. వీరికి సంవత్సరానికి రూ.12వేలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు జాతీయ విద్యామంత్రిత్వ శాఖ ద్వారా ఉపకార వేతనం అందుతుంది. పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీధర్‌రెడ్డి, గ్రామస్తులు అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

## పర్యావరణాన్ని కాపాడేందుకు విరివిగా మొక్కలు నాటాలి




**కావలి, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని చెట్లుగా పెంచి అధిక ఉష్ణోగ్రతల్ని తగ్గించాలని కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్ పిలుపునిచ్చారు. కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ముసునూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఇ.సుధాకర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మన చుట్టు వున్న వాతావరణాన్ని మెరుగుపర్చేందుకు పూర్తి మద్దతును అందిస్తామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, సిడిపివో కె.సౌజన్య, ఎడిపివో టి.శారద, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి మొక్కలు నాటారు.

## వెంగారెడ్డిపాలెంలో టిడిపి నేతల సంబరాలు



**సంగం జూన్ 5 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో టిడిపినాయకులు కేకులు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆత్మకూరు శాసనసభ్యులుగా ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించడంతో వెంగారెడ్డిపాళెంలో ఆయన అభిమానులు సంబరాలు నిర్వహించారు. టిడిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి, కనుమూరు సుధాకర్‌రెడ్డి ఒకరికి ఒకరు కేకును తినిపించుకున్నారు. నాయకులందరు ఆనందోత్సాహాలతో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

## పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి




**గుడ్లూరు, జూన్ 5, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, తద్వారా విజ్ఞానం మెరుగుపడుతుందని గ్రంథపాలకుడు తెలిపారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా బుధవారం శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులచే పుస్తక పఠనం, కథలు చదివించడం, వ్రాయించుట, ఆటలు ఆడించుట జరిగింది. అనంతరం విద్యార్థులు పాటలు పాడి, నృత్యాలు ప్రదర్శించారు.

## విడవలూరులో మండుతున్న టిడిపి శ్రేణుల రగడ




**విడవలూరు,జూన్ 5,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో టిడిపి నాయకులు మధ్య ఎన్నికల ముందు నుంచి వివాదాలు దారి తీయడం మండలంలో చర్చనీయంశంగా మారింది. అయితే ఈ నెల మూడువ స్థానికి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గొడవలు మొదలైనవి ఒకే పార్టీకి చెందిన కార్యకర్తల మధ్య గొడవ జరగడంతో ఒకరిని కత్తితో దాడి చేయడం కేసు నమోదు కావడం జరిగిన విషయం అందరికీ తెలిసిందే బుధవారం కత్తితోదాడి చేసిన గౌతంరెడ్డి తల్లి అరుణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ స్థానిక టిడిపి నాయకుడు తన బిడ్డపై తప్పుడు కేసులు వలనిస్తూ మరో నాయకుడితో ఇంటి పైకి వచ్చి అసభ్యకరంగా మాట్లాడి దౌర్జన్యం చేశారన్నారు. ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘటనలో సంబంధంలేని నాయకుడు సత్యవోల్ సత్యం రెడ్డి పై అబద్దపు నిందలు వేయమని చెప్పడం మంచిది కాదన్నారు. నా కుటుంబంనా బిడ్డకు ఆ నాయకులతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది దానికి వారిద్దరే కారణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## గుడ్లూరు మండల మెజార్టీ వివరాలు

**గుడ్లూరు, జూన్ 5, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలంలో వచ్చిన మెజార్టీ వివరాలు ఇలా ఉన్నాయి. పరకొండపాడు 253 వైసీపీ, దుప్పలంపాడు 58 వైసీపీ, వెంకటేశ్వరపురం 272 టీడీపీ, గుండ్లపాలెం 18 టీడీపీ, కొత్తపేట 32 టీడీపీ, గుడ్లూరు 220 టీడీపీ, బసిరెడ్డిపాలెం 183 వైసీపీ, రాళ్లపాడు 51వైసీపీ, దారకానిపాడు 133 వైసీపీ, పూరేటిపల్లి 203 టీడీపీ, వెంకంపేట 46 టీడీపీ, నాయుడుపాలెం 138 టీడీపీ, చిన్నలాటరేపి 49 టీడీపీ, మొగులూరు 140 వైసీపీ, అమ్మవారిపాలెం 123 టీడీపీ, అడవిరాజుపాలెం 108 వైసీపీ, చెమిడిదిపాడు 30 వైసీపీ, స్వర్ణజపురం 53 టీడీపీ, పాజెర్ల 9 వైసీపీ, పోట్లూరు 168 వైసీపీ, తెట్టు 137 టీడీపీ, మోచర్ల 71 వైసీపీ, రావూరు 183 టీడీపీ, ఆవులు వారిపాలెం 422 వైసీపీ, ఆర్ఆర్ కాలనీ రావూరు 122 టీడీపీ, చేవూరు 474 టీడీపీ, ఏలూరుపాడు 84 వైసీపీ మెజార్టీ వచ్చాయి.

## కావ్య గెలుపుతో అంబరాన్నంటిన సంబరాలు

**బిట్రగుంట, జూన్ 5 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యేగా ఎన్డీఏ కూటమి అభ్యర్ది దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అఖండ మెజార్టీతో మంగళవారం సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో గెలుపొందడంతో టిడిపి నేతలు పెద్దఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. దశాబ్దకాలం తర్వాత కావలి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్దిగా గెలుపొందడంతో టిడిపి శ్రేణుల్లో ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. బోగోలు మండలంలో 16 పంచాయతీల మీద సుమారు 2 వేల వరకు ఎన్డీఏ కూటమి అభ్యర్దికి మెజార్టీ రావడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

## కావలి నియోజకవర్గంలో టిడిపికి వచ్చిన మెజార్టీ ఇలా

**కావలి, జూన్ 5 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) 30 వేల 948 ఓట్ల మెజార్టీతో కావలి రాజకీయాలలో ప్రత్యేకతను చాటిచెప్పారు. కనీవినీ ఎరుగని రీతిలో ఆయన పెద్ద మెజార్టీ సాధించారు. కావలి పట్టణంలో 11 వేల 591 ఓట్ల మెజార్టీని కైవసం చేసుకున్నారు. రూరల్ మండలంలో 7 వేల 738 ఓట్ల మెజార్టీ, అల్లూరు మండలంలో 5 వేల 395 ఓట్ల మెజార్టీ సాధించి సంచలనం సృష్టించారు. అలాగే బోగోలు మండలంలో 2 వేల 47, దగదర్తి మండలంలో 2 వేల 984 ఓట్ల మెజార్టీని సాధించారు. ఇదిలావుంటే పోస్టల్ బ్యాలెట్‌లో 1191 మెజార్టీ వచ్చింది. వైసిపి నేతల ఊహల్ని తల్లకిందుల్ని చేస్తూ కావ్య 30 వేల 948 ఓట్లు సాధించి చర్చకు తావిచ్చారు. ఇవిగాక మూడు ఈవియంలు మొరాయించడంతో వాటి లెక్కలు తేలలేదు.

## ఎన్డీఏ కూటమి గెలుపొందడంతో నందమూరి ఫ్యాన్స్ అభినందనలు

**బిట్రగుంట, జూన్ 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్డీఏ భాగస్వామ్యమైన టిడిపి అధికారంలోకి రావడంతో పాటు ఎన్టీఆర్ తనయుడు, సినీ హీరో నందమూరి బాలకృష్ణ హిందూపురం నుంచి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించడంతో పాటు నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డిలు గెలుపొందడం పట్ల కావలి డివిజన్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానుల సంఘం అధ్యక్షుడు భీమవరపు మధు హర్షం వ్యక్తం చేశారు. విజయానికి కృషి చేసిన స్వర్గీయ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణని కలిసిన బీద



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు నగర నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచిన నారా యణ విద్యా సంస్థల అధినేత పొంగూరు నారాయణని బుధవారం నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాల యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవి చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణకి శాలువా కప్పిపూల బొక్కేని అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు. రవిచంద్రతో పాటు కావలి నియోజకవర్గం ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఉన్నారు.

## ప్రజలు మార్పును కోరుకున్నారు



**నెల్లూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుకున్నారని ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తున్నామని ఎమ్మెల్సీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. రాష్ట్రంలో అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మేలు చేకూర్చిన ప్రజలు మార్పుకు పట్టం కట్టాం న్నారు. 40 శాతం మంది ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డారని ఇక నుంచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఒక నెల రోజులకు ముందే తను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టానని, జిల్లాలో ఓటమికి నైతిక బాధ్యతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే పార్టీ అధ్యక్ష పదవితో సహా రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాని ఓ ప్రశ్నకు సమానంగా ఆయన పేర్కొన్నారు.

## ప్రజా తీర్పుని స్వాగతిస్తాం



**నెల్లూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త** ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం.. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు ఆశ్చర్యం కల్గించింది. బాధ కల్గిందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు సంక్షేమం అందించడంలో అభివృద్ధి కార్యక్రమాల్లో ఎక్కడా రాజీ పడలేదు. పేదవానికి అండగా నిలిచామన్నారు. పథకాలు అందుకున్న పేదవాళ్ళు ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలను అన్వేషిస్తున్నామని తెలి పారు. వైఎస్ఆర్‌సిపి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు రుణ పడి ఉంటామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరమే లేదని ఆయన తెలిపారు. ప్రజా సేవలో మమేకం అవుతాం. ఎప్పటి లాగే ప్రజల్లో ఉంటామన్నారు. కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడొద్దు. అందరికీ సహాయ సహకారాలు అందిస్తామని తప్పులను సరిదిద్దుకుంటామన్నారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను పార్టీలతో, కులమతాలతో సంబంధం లేకుండా అందించాం. అయినా ప్రజలు ఎందుకు మా వైపు మొగ్గుచూపలేదన్నారు. ప్రజలకు వైసిపి అభిమానులకు ఎలాంటి కష్టంవచ్చినా అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన రవాణా శాఖ అధికారులు



**కావలి, జూన్ 5 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి)ని ముసునూరులోని టిడిపి కార్యాలయంలో కావలి రవాణా శాఖ అధికారులు బుధవారం ఘనంగా సత్కరించారు. దుశ్శాలువాలతో, పూలబొకెలు అందజేసి అభినందనలుతెలిపారు. కావలి ఆర్టీవో సుధాకర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు సుందరరావు, కరుణాకర్‌లతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వివిధ అంశాలపై ముచ్చటించారు.

## రవిచంద్రని కలిసిన కాకర్ల



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన కాకర్ల సురేష్ దంపతులు బుధవారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నివాసంలో, ఆయనని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర దంపతులు కాకర్ల సురేష్ దంపతులని శాలువా కప్పి పూల బొక్కేని అందజేసి సన్మానించారు. పార్టీ అధిష్టానానికి ఇచ్చిన మాట ప్రకారం గెలిపించి చూపించిన సురేష్‌కి శుభాకాంక్షలు రవిచంద్ర తెలియజేసారు.

## రాక్షస పాలన నుంచి విముక్తి,రామ రాజ్యం ప్రారంభం



**వెంకటాచలం జూన్ 5 ప్రభాతవార్త** రాష్ట్రంలో రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి చెందిన రామ రాజ్యం ప్రారంభం అయిందిని వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ తెలిపారు.వెంకటాచలంలో బుధవారం టిడిపి కార్యలయంలో సర్వేపల్లిలో సోమిరెడ్డి విజయ సాదించడంతో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.కసుమూరు రోడ్డు వద్ద నుంచి ర్యాలీగా సర్వేపల్లి రోడ్డు వద్దకు చేరుకున్నారు.టిడిపి పార్టీ కార్యలయంలో బాజ పా,జనసేన,టిడిపి ఆద్వర్యంలో కేక్ కట్ చేసి బాణా సంచాకాల్చి సంబరాలు నిర్వహించారు.అనంతరం రాజా యాదవ్ మాట్లడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటామన్నారు.సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో సర్వేపల్లిని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుంద న్నా రు.మండలంలోని అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు నిర్వహించి బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణి చేశారు.భాజపా అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్,జనసేన నాయకులు,మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## నీట్ ఫలితాల్లో డాక్టర్ కిషోర్స్‌రత్నం విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,జూన్5 ప్రభాతవార్త–విద్య** 2024 జాతీయస్థాయి నీట్ ఫలితాల్లో నగరంలోని స్థానిక డాక్టర్ కిషోర్స్ రత్నం మెడికల్ అకాడమి విదా ్యర్థులు ప్రతిభ కనపరిచారు. సిహెచ్.నాగ సింధు 720 మార్కులకు గానూ 649 మార్కులు, వి.సాయి నిత్యశ్రీ 626 మార్కులు,డి.శరణ్య 556 మార్కులు, ఏ.తపశ్వీ 526మార్కులు, వై.బిందు 522మార్కులు, ఎం.తిలగవతి 476మార్కులు, సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతు తమ విద్యాసంస్థలను ప్రారంబించిన ప్రదమ సంవత్సరంలో ఇంతటి విజయాలు సాదించటం గర్వకారణమన్నారు. ఈ విజయాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత డాక్టర్ కిషోర్, వాసంతి కిషోర్‌లు అభినందించటం జరిగిందన్నారు. వీరు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కేవిడి మనోజ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు



**కందుకూరు,జూన్ 5,ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసి ఆయనకు కందు కూరు పట్టణ ఆర్యవైశ్యులు బుధ వారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తన గెలుపునకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి గెలుపునకు ఆర్య వైశ్యులు కృషి చేశారని ఆర్యవైశ్యులకు తాను అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ము రారిశెట్టి వెంకట సుబ్బారావు,పట్టణ టిడిపి కోశాధికారి కొత్తూరి సుధాకర రావు, టిడిపి నాయకులు ఇమ్మ డిశెట్టి సుబ్బరాయుడు,మురారిశెట్టి సుధీర్,కోటా కిషోర్,చీదెళ్ళ వేణుగోపా లరావు, పబ్బిశెట్టి వరధరా జ,కం కణాల వెంకటేశ్వర్లు,సిఎం శ్రీను,ఎం,శ్రీను,ఇంటూరి నాగేశ్వరరావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.5 మండలాల నుంచి వచ్చి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన అభిమాను లు,కార్య కర్తలు,అధికారులు ఎమ్మెల్యే ఇంటూరికి 5మండలాల నుంచి భారీ సంఖ్యలో వచ్చిన అభి మానులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.గుడ్లూరు,ఉలవపాడు,వివి పాలెం,లింగసముద్రం,కందుకూరు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చిఎమ్మెల్యేకు శుబాకాంక్షలు తెలిపారు.ఆయా శాఖల అధికారులు కూడా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

## వేమిరెడ్డి దంపతులను కలిసిన దినేష్‌రెడ్డి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వేమిరెడ్డి దంపతులను టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో కోవూరు నియోజకవర్గం జిల్లాలోనే కాక రాష్ట్రానికే ఆదర్శమయ్యేలా వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక చొరవ తీసుకుం టారని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గ ప్రజలు మంచి విజ్ఞులని, సరైన తీర్పే ఇచ్చి సామాజిక సేవ చేయాలనే తపనతో ఉన్న వేమిరెడ్డి దంపతులను అఖండ మెజార్టీతోగెలిపించారని, ఇందుకు ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## తొలిసారిగా కోవూరు నుంచి మహిళా శాసనసభ్యురాలిగా ప్రశాంతిరెడ్డి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా 54,583 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తొలిసారిగా కోవూరు నియోజకవర్గం నుంచి మహిళా శాసనసభ్యురాలిగా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. కోవూరు నియోజకవర్గంకు సంబంధించి ఇప్పటివరకు 13 సార్లు ఎన్నికలు నిర్వహించగా ఎప్పుడు కూడా మహిళా అభ్యర్థి విజయం సాధించిన దాఖలాలు లేవు. గతంలో బుర్లా శ్రీదేవమ్మ, ప్రజారాజ్యం పార్టీ నుంచి తుపాకుల మునుమ్మలు పోటీ చేసినా వారెవరు విజయం సాధించిన దాఖలాలు లేవు. ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాలకు నూతనంగా వచ్చిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తొలిసారిగా నల్లపరెడ్ల కంచుకోటపై భారీ విజయం సాధించి అసెంబ్లీలో మహిళా శాసనసభ్యురాలిగా అడుగు పెట్టబోతున్నారు. ఇప్పటివరకు సామాజిక సేవలో ధార్మిక సేవలో తరిస్తున్న ప్రశాంతిరెడ్డి తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చి 40 రోజుల పాటు సుదీర్ఘంగా ప్రచారం నిర్వహించి భారీ మెజార్టీతో విజయం సాధించి రాజకీయ విశ్లేషకులనే అబ్బుర పరుస్తున్నారు. రానున్న రోజుల్లో ఈమెకు ఉజ్వల భవిష్యత్తు కూడా ఉంటుందని మేథావులు పేర్కొంటున్నారు. మొత్తం మీద కోవూరు నుంచి తొలిసారిగా మహిళా శాసనసభ్యురాలు శాసన సభలో అడుగుపెట్టడం పట్ల కోవూరు నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఆనంను సన్మానించిన జెండాదిబ్బ నాయకులు



**సంగం జూన్ 5 ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజకవర్గంలో ఘన విజయం సాదించిన సందర్బంగా ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డిని సంగం మండలం జెండాదిబ్బ నాయకులు నారాయణ నాయుడు, పర్వతాల వెంకటరత్నం, వేణుబాలు,జబ్బార్,పవన్, నెల్లూరు పెంచలయ్య, పఠాన్‌పయాజ్, గువ్వాడి చంద్రశేఖర్,ఎస్‌కె షఫి,కనీయంపాటి మాదవ్, ఎస్‌కె.సర్దార్, టి.కిషోర్, పి నరసింహరావు.డి మాదవ్, ఎస్‌కె రహమత్, డి సురేష్, ఎం.చైతన్య, ఎస్‌డి సన్నావుల్లా, ఎ.మురళీ, ఎన్ కోటేశ్వరరావు, ఎస్‌కె. సుభాన్‌నాయబ్,గౌన్,ఎస్ తులసిరాము, ఎస్ పవన్‌కుమార్,ఎస్‌కె సుల్తాన్,షబ్బీర్,కె చంద్రమౌళి, ఎస్‌కె ఆసీఫ్, టి సునీల్, హేమకృష్ణ, తదితరులు ఆయనను కలిసి ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




నెల్లూరు,జూన్5 ప్రభాతవార్త–విద్య పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాని న్ని పురస్కరించుకుని బుధవారం నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్‌లోని ఎస్ఆర్‌కె విశ్వసాయి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆ యన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నేటి యాంత్రికి జీవితంలో పారిశ్రామీకరణ ఓవైపు , అడవుల నరికివేత మరో వైపు సాగుతున్నాయన్నారు. దీంతో పర్యావరణ కాలుష్యం వేగంగా పెరుగుతుందని ఆందోళణ వ్యక్తంచేశారు. గ్లోబల్ వార్మింగ్ విపరీతంగా పెరిగి పోతుందని, ప్రస్తుతం ఎండ 50 డిగ్రీలకు చేరుకుంటుందన్నారు. దీనిని నివారించేందుకు ప్రజలు మెక్కలను పెంచాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడి భావి తరాలకు అందించాలని కోరారు. విద్యార్థి దశలోనే పాఠశాలల్లో మెక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై చిన్నారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి, రాజశేఖర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష సెక్టోరల్ అధికారి సుధీర్‌బాబు, సిఎంఓ పెంచలయ్య, భక్తవత్సలబాబు నాయుడు, బాలభవన్ డైరెక్టర్ సుబద్రాదేవి, ప్రజా సైన్స్‌వేదిక రాష్ట్ర నిర్వాహకులు జి.శ్రీనివాసులు, ఎన్.నారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి విజయం సాధించడంతో మొక్కులు తీర్చుకున్న పుట్టా దంపతులు



**బుచ్చి జూన్ 5 ప్రబాతవార్త** కోవూరు నియోజకవర్గం శాసనసభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా 2 లక్షల పై చిలుకు,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎమ్మేల్యేగా 49 వేల 996 ఓట్లతో ఘన విజయం సాదించడంతో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,ఆయన సతీమణి పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతులు కామాక్షితాయి సన్నిధిలో టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఈకార్యక్రమంలో గుత్తా శ్రీనివాసులు,తిరువాయిపాటి నందకుమార్,గుబ్బా సత్యం పలువురు ఉన్నారు.ఈ సందర్బంగా పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇద్దరు దైవభక్తి కలవారని అన్నారు. అలాగే మంచి దాతృత్వం ఉన్న దంపతులు అని ఆయన అభివర్ణించారు. వారు ఇరువురు దంపతులు అత్యధిక మెజార్టీతో గెలవడం ఎంతో శుభపరిణామమని అన్నారు. నియోజకవర్గం అనూహ్య రితీలో అభివృద్ది చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా వేమిరెడ్డి దంపతులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే నారాయణని సత్కరించిన రత్నం విద్యాసంస్థల అధినేత వేణు



**నెల్లూరు,జూన్5 ప్రభాతవార్త–విద్య** నెల్లూరు నగర ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన తెలు గుదేశంపార్టీ నేత పొంగూరు నారాయణను బుధవారం రత్నం విద్యాసంస్థల అధినేత కొర్రపాటి వేణు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే నారాయణను ఆయన పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. శాలువా కప్పి స త్కరించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతు గతంలో నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో నగరంలో చేసిన అభివృద్ధిని ప్రజలు మరచి పోలేదని, ప్రస్తుతం కూడా ఆదే తరహాలో నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తారనటంలో సందేహం లేదన్నారు. అనంతరం ఎన్నికల్లో విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేలను సత్కరించిన గునుకుల దంపతులు



**నెల్లూరు,జూన్5 ప్రభాతవార్త–వైద్యం** 2024 సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగరం నుండి పోటీ చేసి భారీ మెజారీతో గెలుపొందిన పొంగూరు నారాయన, కోవూరు నుండి పోటీ చేసి విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీ మేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ దంపతులు వారి వారి నివాసాల్లో కలసి పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ప్రజల కోరిక మేరకు జిల్లాలను అభివృద్ధి పదంలో నడిపించాలని వారు నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకర్ల సురేష్ గెలుపు ఉదయగిరి అభివృద్ధికి మలుపు



**ఉదయగిరి,జూన్5,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని చంచలబాబు యాదవ్ గెస్ట్‌హౌస్‌లో ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడుగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ ఆధ్వర్యంలో పొన్నబోయిన చంచలబాబుయాదవ్ తదితరులు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.ఊహించినట్లుగానే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ స్థానాలను కైవసం చేర్చుకుని చరిత్రలో ఎన్నడు లేని విధంగా బంపర్ మెజార్టీతో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా తెలుగుదేశంపార్టీ పూర్వ వైభవాన్ని తెచ్చుకుందన్నారు.టిడిపి మీద ఉన్న నమ్మకంతో ,అభిమానంతో ప్రజలు ఆదరించిన తీరు అత్యద్భుతమని,కని,విని,ఎరుగని రీతిలో టిడిపి పార్టీకి అత్యధిక స్థానాలు కట్టపెట్టారని వారందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ రాబోయే రోజుల్లో బాధ్యతాయుతంగా ప్రజలకు సేవ చేస్తుందని అన్ని రకాల,వర్గాల వారిని సమన్వయంతో పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గ సమస్యల మీద శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు మంచి అవగాహన ఉందని,ప్రతి సమస్యను తీర్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు.రాబోయే రోజుల్లో అద్భుతమైన పాలన,అభివృద్ధి జరుగుతుందని,టిడిపి అందుకు కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విబిఆర్ ను సత్కరించిన అపుస్మా నాయకులు



**నెల్లూరు,జూన్5 ప్రభాతవార్త–విద్య** నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి(విబిర్)ను బుధవారం అపుస్మా నాయకులు మద్యాదపూర్వకంగా కలసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగరం నుండి పోటీ చేసిన పొంగూరు నారాయన భారీ మెజారిటీతో గెలుపొందటంతో శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిలాల్లోని ప్రయివేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. అనంతరం విబిర్‌ను అపుస్మా నాయకులు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో శిల్పస్కూల్ అధినేత మల్లిఖార్జునరెడ్డి, అజంతా స్కూల్ అధినేత వెంకటేశ్వర్‌రెడ్డి, కేబిఆర్ స్కూల్ అధినేత బాస్కర్‌రెడ్డి, విశ్వోదయ పాఠశాల అధినేత వెంకటాద్రి తదితరులు ఉన్నారు.

## కాకర్లకు టిడిపి నేతల అభినందనలు



వింజమూరు,జూన్5,ప్రభాతవార్త : ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన కాకర్ల సురేష్ బుధవారం వింజమూరుకు వచ్చిన సందర్భంగా మండల టిడిపి నేతలు కాకర్ల సురేష్‌ను కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చల్లా వెంకటేశ్వర్లు, గూడా నరసారెడ్డి, చల్లా శ్రీనివాసులు, ఇతర నేతలు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పు మరువలేనిదన్నారు. ఈ తీర్పు చారిత్రాత్మకమైనదన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించడం వారు చేసిన సేవా నిరతికి ప్రజలు పట్టిన బ్రహ్మరథమని కొనియాడారు. కాకర్ల సురేష్ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుండి సేవా భావంతో నిస్వార్ధంతో సేవలు అందించి ప్రతి ప్రాంతంలోని పేదలను కలసి వారి కష్టాలను స్వయంగా పరిశీలించి వారికి తనకు తోచిన ఆర్థికసాయం అందిస్తూ ప్రజల్లో ఒకడిగా నిలిచాడన్నారు. ఎంతో రాజకీయ నేపథ్యమున్న కుటుంబాన్ని ఓడించి ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండాను ఎగురవేశాడన్నారు. రాష్ట్రంలోని 165స్థానాలు సాధించడంతోపాటు 21 ఎంపి స్థానాలు సాధించి మునుపెన్నడూ లేని రికార్డ్‌ను తెలుగుదేశంపార్టీ సృష్టించిందన్నారు. కాకర్ల ,వేమిరెడ్డి సారథ ్యంలో ఉదయగిరిని అగ్రగామిగా నిలపాలని కోరారు. ఈకార్యక్రమంలో పాములపాటి మాల్యాద్రి, ఆరికొండ శ్రీనివాసులు, మస్తాన్, గురజాల వాసునాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు , కర్ణం శ్రీనివాసులునాయుడు, ఇతర టిడిపి నేతలు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతుల్ని సత్కరించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



కావలి, జూన్ 5 ప్రభాతవార్త ఎంపి, ఎమ్మెల్యేగా విజయం సాధించిన వేమిరెడ్డి దంపతుల్ని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి బుధవారం ఘనంగా సత్కరించారు. పూలబొకె అందజేశారు. వేమిరెడ్డి దంపతులు భారీ మెజార్టీ సాధించడం పట్ల అభినందనలు తెలిపారు.

**కాకర్లను సత్కరించిన వంటేరు...** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ఘనంగా సత్కరించి పూలబొకె అందజే శారు. అభినందనలు తెలిపారు.